**_RELEASED FROM_**

***CPI(M) state office***

H.No. 27-30-3, CPI(M) State Committee Office

Akulavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202

E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**

**తేది : డిసెంబరు 8, 2016**

**ప్రచురణార్థం:** 7.12.16న సిపిఐ(యం) రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వామపక్ష సమావేశ తీర్మానాన్ని ప్రచురణార్థం పంపుతున్నాను.

వామపక్షాల సమావేశం 7.12.16న విజయవాడ సిపిఐ(యం) రాష్ట్ర కార్యాలయంలో సిపిఐ(యం.యల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బంగారురావు అధ్యక్షతన జరిగింది. క్యూబా విప్లవనేత, ఆ దేశ మాజీ అధ్యక్షుడు ఫైడల్ కాస్ట్రో మృతికి సంతాపాన్ని ప్రకటించాయి. సమావేశం ఈ క్రింది తీర్మానాన్ని ఆమోదించింది.

రాష్ట్రంలో 500, 1000రూ॥ల నోట్ల రద్దు వల్ల సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముందస్తుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయి. కొత్తగా వచ్చిన 2000/- నోట్లకు చిల్లర దొరకక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రజలు చేస్తున్న ఆందోళనలకు వామపక్షాలు మద్దతు తెలుపుతున్నాయి. ప్రభుత్వాలు తక్షనం నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో తీవ్ర కరువు పరిస్థితులేర్పడ్డాయి. ముఖ్యమంత్రి, అధికారులు రెయిన్‌గన్స్‌తో పంటలు కాపాడామని గొప్పలు చెబుతున్నా ఆచరణలో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించి చేతులు దులుపుకున్నది. మంచినీరు, గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పనులు కల్పించడం జరుగలేదు. కరువు ప్రాంతాల్లోని ప్రజలకు తక్షణ ఉపశమన చర్యలు చేపట్టాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. పంటలు దెబ్బతిన్న రైతులకు నష్ట పరిహారాలు, ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాయి.

రాష్ట్రంలో రైతులనుండి బలవంతంగా భూములు లాక్కుని ప్రైవేటు పరిశ్రమలకు కట్టబెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ప్రజల పక్షాన నిలబడుతున్న వారిపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రనిర్భంధాన్ని ప్రయోగిస్తుంది. ప్రభుత్వ నిర్భంధాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. సాక్షాత్తూ ముఖ్యమంత్రే ఆందోళనలు అణిచివేయాలని చెప్పడం, ప్రజల పక్షాన నిలబడ్డవారిని టెర్రరిస్టులతో పోల్చడం ఆందోళనకరం. ఇది ప్రజాస్వామ్య హక్కులపై దాడి. ప్రభుత్వ బలవంతపు భూసేకరణ, ప్రజలపై నిర్భంధం ఆపాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ సమస్యపై ప్రజలు చేసే ఆందోళనలన సంపూర్ణ మద్ధతును వామపక్షాలు ప్రకటిస్తున్నాయి.

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జరుగుతున్న కాలుష్య వ్యతిరేక ఉద్యమాలకు వామపక్షాలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాయి.

ఈ సమావేశంలో సిపిఐ(యం)తరపున పి.మధు, వై.వెంకటేశ్వరరావు, సిపిఐ తరపున కె.రామకృష్ణ, ముప్పాళ్ల నాగేశ్వరరావు, జల్లి విల్సన్, సిపిఐ(యం.యల్) తరపున జి.విజయకుమార్, సిపిఐ(యం.యల్) న్యూడెమొక్రసీ తరపున రామారావు, సిపిఐ(యం.యల్) లిబరేషన్ తరపున సత్యనారాయణ, డి.హరనాథ్, యంసిపిఐ తరపున యం.వెంకటరెడ్డి, కె.నాగభూషణం, నానాజీ, సిపిఐ (యం.యల్) న్యూడెమొక్రసీ తరపున పోలారి, ఎస్‌యుసిఐ(సి) తరపున బి.ఎస్.అమర్‌నాథ్, ఫార్వర్డ్‌బ్లాక్ తరపున పి.వి. సుందరరామరాజు తదితరులు పాల్గొన్నారు.

**జె.ప్రభాకర్**

ఆఫీసు కార్యదర్శి